ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 11.05.2024 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ నాలుగో విడత ఎన్నికల ప్రచారం ఈరోజుతో ముగుస్తుంది. ఈ విడతలో ఎల్లుండి 96 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది.
2. దేశ భద్రత, అభివృద్ధి కోసం జరిగే ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంతో ఆలోచించి ఓటు వేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు.
3. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణా నికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నిన్న 21 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.
4. ఆఫ్ఘనిస్తాన్ ఉత్తర ప్రాంతంలో ఆకస్మిక వరదల కారణంగా కనీసం 50 మంది మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారు.

**CAMPAIGN**

దేశంలో లోక్ సభ నాలుగో విడత ఎన్నికల ప్రచారం ఈరోజుతో ముగుస్తుంది. ఈనెల 13న నాల్గవ విడత పోలింగ్ జరిగే 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 96 నియోజక వర్గాలలో ఈ సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తుంది, ఈ నేపధ్యంలో తెలుగు రాష్ట్రాలతో సహా పోలింగ్ జరిగే రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. తెలంగాణలోని 17 నియోజకవర్గాలకు ప్రచారం కూడా ఈ సాయంత్రం తో ముగుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 17 ఎంపీ స్థానాలకు, ఆంధ్రప్రదేశ్ లోని 25 స్థానాలకు ఎల్లుండి సోమవారం పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు

జరగాల్సి ఉంది. కానీ కొన్ని చోట్ల వాతావరణం దృష్ట్యా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది.

NSD

**<u>పీఎం ఎల్బీ స్టేడియం</u>**

దేశ భద్రత కోసం, అభివృద్ధి కోసం జరిగే ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంతో ఆలోచించి ఓటు వేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీ సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ కోరారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిన్న సాయంత్రం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో తీవ్రవాదాన్ని బీజేపీ ప్రభుత్వమే నిర్మూలించిందని, అభివృద్ధిని వేగవంతం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ మధ్య తరగతి ప్రజానీకానికి వ్యతిరేకమని ఆరోపిస్తూ, దేశాన్ని జాతి, కుల, మత ప్రాతిపదికన ఆ పార్టీ విడగొడుతుందని నరేంద్రమోదీ అన్నారు. బీజేపీ అభ్యర్థులను పెద్ద సంఖ్యలో ఎన్నుకోవాలని కోరారు. అంతకు ముందు నరేంద్రమోదీ నారాయణపేటలో బహిరంగ సభలో మాట్లాడుతూ... . మోదీ గ్యారెంటి అంటే ఆభివృద్ధికి, జాతీయ భద్రతకు , ప్రపంచ వేదికపై భారత్ గౌరవానికి గ్యారంటీ అనీ , చేసిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తామనీ అన్నారు. మహబూబ్ నగర్ బిజేపి అ భ్యర్థి DK అరుణకు మద్దతుగా నారాయణపేట బహిరంగ సభలో మాట్లాడారు. గత పదేళ్ళలో తెలంగాణాకు పది లక్షల కోట్ల రూపాయలు ఇచ్చామని , ఆ నిధులన్నీ అవినీతి ATM లలోకి వెళ్లిపోయాయనీ నరేంద్రమోదీ ఆరోపించారు.

NSD

**<u>SHARAD PAWAR PUNE</u>**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గందరగోళ ప్రకటనలు చేస్తున్నారని ఎన్సీపీ సీనియర్ నేత శరద్ పవార్ అన్నారు. జూన్ 4వ తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బిజెపిలో చేరాలని మహారాష్ట్రలోని నందుర్‌బార్ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో నరేంద్రమోదీ తనకు ప్రతిపాదించిన నేపథ్యంలో ఆయన నిన్న పూణెలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

లోక్‌సభ ఎన్నికల తొలి 3-4 దశల్లో బీజేపీకి వ్యతిరేకంగా సెంటిమెంట్ ఏర్పడిందని , అందుకే బీజేపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని శరద్ పవార్ ఆరోపించారు. ఏ రాజకీయ పార్టీని ఒరిజినల్ లేదా ఫేక్ అని ముద్ర వేసే హక్కు ప్రధానమంత్రికి లేదని ఆయన అన్నారు. దేశాన్ని చెక్కుచెదరకుండా ఉంచేందుకు అన్ని మతాలను సమానంగా చూస్తూ వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎస్సీ , ఎస్టీలకు రిజర్వేషన్ల పెంపునకు తాను వ్యతిరేకం కాదని శరద్ పవార్ అన్నారు.

**NSD**

**PREZ-NBEMS**

మెడికల్ ఎమర్జెన్సీలలో ప్రాణం కాపాడే గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నొక్కి చెప్పారు. ఈ కీలక సమయంలో రోగులకు చికిత్స లభిస్తే వారి ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు. నిన్న కొత్త ఢిల్లీలో జరిగిన జాతీయ వైద్య విజ్ఞాన పరీక్షల మండలి 22వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, స్పెషలిస్ట్ డాక్టర్లు అత్యవసర రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాణాపాయంలో ఉన్న వారిని చికిత్స కోసం వేరే చోటికి వెళ్లమని ఎప్పుడూ సూచించరాదని కోరారు. సత్వరమైన ఆరోగ్య సంరక్షణ , సున్నితమైన ఆరోగ్య సంరక్షణ , ఖర్చుతో కూడుకున్న ఆరోగ్య సంరక్షణ పట్ల వైద్యులు శ్రద్ధ వహించాలని రాష్ట్రపతి కోరారు. పేద రోగులకు ఉచితంగా సమయాన్ని వెచ్చించడం ద్వారా దేశానికి , సమాజానికి ఎనలేని సేవలందించవచ్చని సూచించారు. వైద్యాన్ని వృత్తిగా ఎంచుకుంటే మానవాళికి సేవ చేయాలనే తపన తప్పకుండా ఉంటుందని ద్రౌపది ముర్ము వైద్య విద్యార్థులకు తెలిపారు.

NSD

**INDI-ECI**

ప్రతిపక్ష పార్టీల I.N.D.I. కూటమి ప్రతినిధి బృందం నిన్న భారత ఎన్నికల సంఘంతో సమావేశం జరిపింది. సమావేశానంతరం కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ..

ప్రధానమంత్రి, హోంమంత్రి పై 1,500 లకు పైగా ఫిర్యాదులు నమోదైనా ఈసిఐ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఓటరు శాతం డేటాను విడుదల చేయడంలో జాప్యం జరగడాన్ని కూడా సింఘ్వీ ఎత్తిచూపారు. సకాలంలో డేటా విడుదల చేస్తే , ఎలాంటి ఊహాగానాలు , సందేహాలు ఉండవని అన్నారు. వీలైనంత త్వరగా డేటాను ప్రచురించాలని అభిషేక్ సింఘ్వీ ఎన్నికల కమిషన్‌ను కోరారు. టీఎంసీ నేత డెరెక్ ఓ బ్రియాన్ , డీఎంకే నేత టీఆర్ బాలు , సమాజ్ వాదీ పార్టీ నేత జావేద్ అలీఖాన్, సీపీఐ నేత బినోయ్ విశ్వం తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

NSD

## **REV. SC - KEJRIWAL**

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నిన్న 21 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఏడు దశల లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ ముగిసిన తర్వాత, అంటే జూన్ 2వ తేదీన లొంగిపోవాలని ఆప్ అధినేతను సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం తనను జైలు నుంచి చేయాల్సిందిగా కేజ్రివాల్ తన పిటిషన్ లో కోరారు. ఆయనను అరెస్ట్ చేయడంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జాప్యాన్ని కూడా సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం, ఆగస్టు 2022లో కేజ్రీవాల్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు నమోదు చేసి, ఆలస్యంగా ఈ సంవత్సరం మార్చి 21న ఆయనను అరెస్టు చేసిందని ఎత్తిచూపింది. కాగా, బెయిల్ షరతుల ప్రకారం, కేజ్రీవాల్ ముఖ్యమంత్రి కార్యాలయం , ఢిల్లీ సచివాలయాన్ని సందర్శించ రాదు. లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి, ఆమోదం పొందడానికి సంబంధించిన ఫైళ్లపై అవసరమైతేనే తప్ప అధికారిక దస్త్రాలపై కేజ్రివాల్ సంతకం చేయకూడదు.

NSD

## **AFGHANISTAN-FLASH FLOOD**

ఆఫ్ఘనిస్తాన్ ఉత్తర ప్రాంతంలో ఆకస్మిక వరదల కారణంగా కనీసం 50 మంది మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారు. భారీ వర్షాల వల్ల బగ్లాన్ ప్రావిన్స్ లోని ఐదు జిల్లాలు దెబ్బతిన్నాయని తాలిబాన్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బగ్లాన్‌లోని సహజ విపత్తు నిర్వహణ ప్రావిన్షియల్ డైరెక్టర్ ఎదయతుల్లా హమ్‌దార్డ్ మాట్లాడుతూ , చాలా మంది కనిపించకపోవడంతో మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చని అన్నారు. 150 మందికి పైగా వరదల్లో చిక్కుకున్నారని, వారికి తక్షణ సహాయం అందిస్తున్నట్లు తాలిబాన్ అధికారి తెలిపారు. గత కొన్ని వారాలుగా అసాధారణ రీతిలో భారీ వర్షాలు కురుస్తున్నందు వల్ల దేశం అతలాకుతలమైందని చెప్పారు. ఏప్రిల్ మధ్య నుండి సంభవిస్తున్న వరదల కారణంగా సుమారు 100 మంది మరణించా రన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదంలో ఉన్న దేశాలలో ఆఫ్ఘనిస్తాన్ దేశం ఒకటి.

NSD

**<u>ఈజిప్ట్-ఇజ్రాయెల్ హెచ్చరిక</u>**

ఇజ్రాయెల్ రఫాపై దాడికి దిగితే చారిత్రాత్మక క్యాంప్ డేవిడ్ ఒప్పందాలను రద్దు చేస్తామని ఈజిప్ట్, ఇజ్రాయెల్‌కు గట్టి హెచ్చరిక జారీ చేసింది. రాఫాలో ఇజ్రాయెల్ కొనసా గిస్తున్న సైనిక చర్యపై ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ముప్పు ఏర్పడిందని ఈజిప్టు పేర్కొంది. అంతకుముందు, దక్షిణ గాజా స్ట్రిప్‌లో ఉన్న రఫాలో ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్ ద్వారా ఎదురయ్యే ప్రమాదాల గురించి ఈజిప్ట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రఫాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలపై అంతర్జాతీయంగా అనేక దేశాలు ఖండించడం కొనసాగుతోంది. ఈ ఘర్షణ కారణంగా గాజా స్ట్రిప్ దక్షిణ ప్రాంతానికి తరలించిన మిలియన్ల కొద్ది పాలస్తీనియన్ల భద్రత విషయంలో అనేక దేశాలు భయాంగోళనలను వ్యక్తం చేశాయి.

**NSD**

**<u>REV.NT.IPL</u>**

గత రాత్రి అహ్మదాబాద్‌లో ఐపీఎల్ క్రికెట్ పోటీలో భాగంగా జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ 35 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ ను ఓడించింది. 232 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. కాగా, ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో సాయంత్రం 7.30 గంటలకు ముంబై ఇండియన్స్‌తో కోల్‌కతా నైట్ రైడర్స్ ఆడుతుంది.

**NSD**

వోట్ ఫ్రమ్ హోం

-కార్గిల్ జిల్లా లద్దాక్ లో ఇంటి నుంచి ఓటుచేసే హోమ్ ఓటింగ్ విధానాన్ని అమలు చేసేందుకు వెళ్లే పోలింగ్ సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి శ్రీకాంత్ సుసే జెండా ఊపిసాగనంపారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హత కలిగిన వృద్ధులు, వికలాంగులు తమ ఇంటివద్ద నుంచే ఓటింగ్ లో పాల్గొనే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఎన్నికల ప్రక్రియలో హోమ్ ఓటింగ్ విధానం తీసుకువచ్చి 85 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, వికలాంగులకు ఓటింగ్ లో పాల్గొనే అవకాశాన్ని భారత్ ఎన్నికల సంఘం కల్పించింది.

--ఎన్.ఎస్.డి

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్

-77వ కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు ఫ్రాన్స్ లో జరుగుతుంది. మనదేశం ఈ చిత్రోత్సవంలో పాల్గొంటుంది.

--ఎన్.ఎస్.డి

**SANT::DIVYA SSP-I 10.05.2024**

**REV. MODI NARAYANPET**

Prime minister and BJP senior leader Narendra **Modi** today said the current elections are for the sake of the future of the country and asked the people of Telangana to send BJP representation more to Parliament.

Addressing an election rally at Narayanpet of Mahabubnagar Look Sabha constituency in Telangana, he assured them Modi guarantee means implemented without fail. He alleged that the Congress and BRS both are corrupt and the congress has failed to implement its assurances to the people. He also alleged that the congress is trying to divide the people and trying to divert reservation to the minorities based on religion.

**M S Lakshmi, Hyderabad, Mail, 1802 HRS.**

**S N DAS:KR TSP-II 10.05.2024**

**EGYPT-ISRAEL WARNING**

Egypt has issued a stern warning to Israel, threatening to nullify the historic Camp David accords if Israel proceeds with its invasion of Rafah. This threat comes amidst escalating tensions over Israel's ongoing military operation in Rafah, with the United States reportedly escalating its warnings to Israel regarding its actions in the region. Earlier, Egypt had expressed grave concerns about the potential dangers posed by a potential Israeli military operation in Rafah, located in the southern Gaza Strip. International condemnation of Israel's actions in Rafah continues to mount, with many expressing fears about the safety of over a million Palestinians who have been displaced to the southern area of the Gaza Strip due to the conflict. The Camp David Accords, signed on September 17, 1978, marked a significant milestone in the relations between Israel and Egypt, culminating in the first-ever peace treaty between Israel and the Arab neighbor. The accords, brokered by the United States, have long been considered a cornerstone of stability in the region.

**<><><>VINOD KUMAR/DUBAI/MAIL/0220 HRS**

**SANT::DIVYA SSP-I 10.05.2024**

**SHARAD PAWAR PUNE**

Senior NCP leader Sharad Pawar has said that Prime Minister Narendra Modi is making confusing statements. He was speaking to media persons in Pune today in the backdrop of the offer made by the Prime Minister at an election rally in Nandurbar district of Maharashtra to him to join BJP after the results of the Lok Sabha elections are declared on 4th June . He claimed that there is a sentiment building up against the BJP in the first 3-4 phases of Lok Sabha polls hence the BJP leaders are creating confusion. He also said that the Prime Minister does not have right to label any political party as original or fake. Mr. Pawar said that all religions

should be taken along to keep the country intact. He said that he is not against increasing the reservation for SCs and STs but the politicians cannot take a stand about a single community.

**<><><>Manoj Kshirsagar, Pune, Mail, 1817HRS.**

**SANT SSP-I 10.05.2024**

**REV. SC - KEJRIWAL**

The Supreme Court today granted interim bail to Delhi Chief Minister Arvind Kejriwal for 21 days in the money laundering case linked to the alleged liquor policy scam. The apex court asked the AAP chief to surrender on 2nd June, a day after the polling for the seven-phased Lok Sabha elections is scheduled to end. Mr. Kejriwal had sought a release from jail to campaign for the ongoing Lok Sabha polls. The Supreme Court also pointed out the Enforcement Directorate's delay in arresting him. A bench, comprising Justices Sanjiv Khanna and Dipankar Datta, said that the central probe agency had registered an Enforcement Case Information Report against Mr. Kejriwal in August 2022, but arrested him on 21st March, this year.

**As per bail conditions, Mr. Kejriwal will not visit the Chief Minister's office and the Delhi Secretariat. He will also not sign official files unless it is required and necessary for obtaining clearance or approval of the Lieutenant Governor. Mr. Kejriwal will not make any comment with regard to his role in the present case and will not interact with any of the witnesses and will not have access to any official files connected with the case.**

<><>ARAS/NET/1808

**SANT SSP-I 10.05.2024**

**INDI-ECI**

Opposition parties’ bloc I.N.D.I. alliance delegation today met with Election Commission of India. After the meeting, Congress leader Abhishek Manu Singhvi said, more than one thousand 500 complaints have been raised against the Prime Minister and the Home Minister but no action has been taken. Mr. Singhvi also raised objection to the delay in releasing the voter percentage data. He said, if the data is released on time there will be no speculations or doubts. He urged the Commission to publish the data as soon as possible. TMC leader Derek O Brien, DMK leader TR Baalu, Samajwadi Party leader Javed Ali Khan, CPI leader Binoy Viswam were part of the delegation.

**<><><>Bhupendra/1925**

**SANT SSP-I 10.05.2024**

**PREZ-NBEMS**

Underlining the importance of golden hour in medical emergencies, President Droupadi Murmu has said that the life of patients could be saved if they get treatment during this crucial period. Addressing the 22nd convocation of the National Board of Examinations in Medical Sciences NBEMS in New Delhi today, the President said, specialist doctors should be sensitive towards emergency patients and they should never ask an emergency patient to go somewhere else for treatment. Giving reference of the saying, 'justice delayed is justice denied', President Murmu stressed that in the healthcare sector, the time is even more important because treatment delayed may be life denied. The President urged doctors to pay attention towards prompt healthcare, sensitive healthcare and in-expensive healthcare. She said that they can make an invaluable contribution to the country and society by giving their time free of cost to poor patients. She told the medical students that if they have chosen medical as a profession, then they definitely have the desire to serve humanity. She called upon them to protect, enhance and spread the spirit of service.

**<><>ANUPAM/1910**

**S N DAS:KR TSP-II 10.05.2024**

**AFGHANISTAN-FLASH FLOOD**

In Afghanistan, at least 50 people were killed and more than 100 injured after flash flooding in northern part of the country. According to Taliban officials, heavy rainfall has affected five districts in Baghlan province today. Provincial director of Natural Disaster Management in Baghlan Edayatullah Hamdard said that the death toll was preliminary and that it might rise as many people are missing. Taliban official said more than 150 people were trapped and in need of urgent help. The country has been hit by unusually heavy rainfall over the last few weeks, with floods killing about 100 people since mid-April. Torrential rain and flooding kill people every year in Afghanistan. The country is among the globe's most at risk nations from the effects of climate change.

**<><>VARIOUS SOURCES/0045 HRS**

**S N DAS:KR TSP-II 10.05.2024**

**REV.NT.IPL CRICKET**

In IPL Cricket, Gujarat Titans defeated Chennai Super Kings by 35 runs in Ahmedabad tonight. Chasing a target of 232 runs, defending champions Chennai Super Kings scored 196 for 8 in 20 overs. Earlier, put into bat, Gujarat Titans scored 231 for 3 in stipulated 20 overs. For Gujarat, Captain Shubman Gill Scored 104 off 55 balls while Sai Sudharsan made 103 off 51 balls. Daryl Mitchell scored highest 63 for Chennai while Mohit Sharma picked up 3 wickets for Gujarat. **Shubman Gill was adjudged player of the match.** Tomorrow, Kolkata Knight Riders will take on Mumbai Indians at Eden Gardens in Kolkata at 7.30 PM.

**<><>CB/NET/TV/2330 HRS**